ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

శ్రీసాయి సుదర్శనగీత

లయ పటలం

## షోడశ అధ్యాయము - దైవాసుర సంపద్విభాగ యోగము



### (1) (28-11; తొంబైఒకటవ రోజు)

| | |
|---|---|
| 1. | కనుగొను శీఘ్రమే ననుగొను శుభమా, సుగురును కనుగొను నా సన్నిధిన సకల సుఖముల్ సుశ్రీ సౌభాగ్యముల్...! |

### (2) (29-11; తొంబైరెండవ రోజు)

| | |
|---|---|
| 2. | ఒసగున ఒప్పులు చెప్పితి తప్పక చేసెద వనుచు సుగుణ మూర్తివై సద్గుణములు ఖనివై, గనివై<br>కన్ననాడె, నను గన్ననాడే సద్గురువు, గురువులకు గురువు సర్వేశు ఒడిని చేరంగలవు...! |
| 3. | చెప్పిన చెప్పక చెప్పిన రీతిన్ నా కన్న నడుచుకున్న నిను జూచుట తోడన్ నా జనక హృదయం<br>జనానందమై, ఘనమై, సంద్రమై, ఉప్పొంగెన్ కాదే తనయా! ఆ తరుణము నొచ్చ చున్నదా<br>శుభోదయంబు నీకు, అశుభ కర్మల ఆవలి గట్టు జేర్తు నింక...! |
| 4. | శుభ తరుణం, భవతరణం నాదు నామ పావనామృతం ద్రావింతు గదయ్యా నా అమృతపు బుక్కుల<br>ఆనందాబ్ది నోల లాడింతు, పాలింతు ఆడింతు నా ఆనతి మేరకు నిలిచితి వేని...! |

| | |
|---|---|
| 5. | ఇసుకందువా, పసికందువా ఈ పరీక్షల తప్పక నెగ్గుదువురా తనయ రక్షింపన్ నేనుండ రక్షణకై ఆరాటమేల...! |
| 6. | ఆర్తిన్ పిలు.. తృప్తిన్ నిలు రానా నీ చెంతకున్ ఇంతగా విసుగొందెదవేల శిశువ్వో..? పశువ్వో...! |
| 7. | పావన గంగలో నిను ముంచంగన్ నేనుండ బురద గుంటలో మునగ నారాట మేల నీకు? నీ ఆరాట నీరాటములో ఏమై పోదువో కాంచగ లేక కాలము వెళ్ళదీతువో అని నినుకాంచ నాకళ్ళ నీరు నిండెరా...! |
| 8. | నీరస పడక నీరజాక్షుని జేరు నిప్పులు కడిగెడి ఆచారమున్నదని<br>ఆలా నిప్పులో పడబోకు ఇప్పట్టున వచ్చినన్ ఇచ్చెద పచ్చటి బతుకు...! |
| 9. | ఆచార మేల మంట పెట్టనా! ప్రాణాచారము లేల నాకు పరమాత్మను జేర మడిన్ పూజలు తడి బట్టల్ కానే కాదు |
| 10. | ఆచారముల్, మడులు, తడులు మంటగలుపు నా కంట పడ నిలువున చీల్తు నీ పొట్టన్ పొడిసిన నొక్క విజ్ఞాన దీపిక వెలుగొంద లేదు...! |
| 11. | నీ ఆత్మ నందే నిరాకారమై నిలుతునే నిలిచిన నాకు నిండు మనసుతో మనసారా తల్చినన్ నే నీకిత్తునే నివాళులు...! |
| 12. | నీ వేలాం వెఱ్ఱి తలలై, మఱ్ఱి ఊడలై, విస్తరించక మునుపే పరమాత్మను జేరుము నను జేరుటకు దారి బహుదూరము నను దరియ భావము నీకు కల్గుటయే నా భాగ్యము...! |
| 13. | ఆ భాగ్యపు దారి మందు లోపలే మధ్య సందులు, గొందులు, బురద గుంటల్ ఎన్నో వచ్చు అఘాతముల్ అన్నన్నా! ఏ సందున పడిపోదువో అటమట పడి అలసట చెంది నీ దరిన్ పరుగున వచ్చితి...! |
| 14. | ఇదే పరమాత్మం జేరు దారి నీ జీవన యవనాంకము, శుభతరుణం ఆవిర్భవించు...! |
| 15. | ఎవ్వనిచే జనించు లోకములు.. జగము నెవ్వని లోపల నుండు జగమున్ రక్షించె..<br>లయ, స్థితి కారుడెవ్వడు జగములన్, జీవులన్ పశుపక్షులన్ సర్వ ప్రాణ కోటియున్ సంరక్షింప నెవ్వరు<br>సర్వ ప్రపంచంబులన్ కాచు ఆ ఈశుడు సాయినాథుండే...! |

### (3) (30-11; తొంబైమూడవ రోజు)

| | |
|---|---|
| 16. | కర్మల వల్ల పుట్టుచు, ధర్మము వలన చచ్చుచు, కాలధర్మము నందన్ కాలములన్<br>కలసిపో కథలు చాలా సహజముగానే...! |
| 17. | వింతేమి లేదందులో ఇసుమంతైనన్ చచ్చిన వాడు పుట్టును, పుట్టిన వాడు చచ్చును, చచ్చిన వాడికో క్షణం ఏడ్చినన్ పుట్టిన పసిగొందు కని నవ్వినన్ వింతేమున్నది...! |
| 18. | చచ్చినన్, పుట్టినన్ కాలము సహజ రీతిన్ గని కాలచక్రం ఆగక తిరుగున్ కాలగతిన్ నువు చచ్చినన్ కాలంబాగునా? |
| 19. | ఆగదే! వగచినన్ నీ కోర కొక్క నిమిషమే నీ మంచి నీ సద్గుణములన్ మించి ధరన్<br>చెప్పుకొనంగన్ నిలిచిపోవున్ నిలుచునే నీ కాయమున్, మాయమౌ, మట్టిన్ కలుసునే కాని...! |
| 20. | ముగియున్ బ్రతుకు మూణ్ణాళ్ళలో.... ఓర్చుము పది మంది మంచిని<br>పంచుము నీదు సద్గుణంబులన్ చచ్చినన్ నిలిచి నిత్యము నీ జన్మ సార్థక మొందున్...! |

| | |
|---|---|
| 21. | నదీనాం సాగరో గతి చెప్పంగ వలయునా విడమరచి నే రీతి నీవు బ్రతుక నేర్చినన్<br>చివరకు చేరేది తుది ఘట్టము నా పావన పదముల చెంతకే సుమా...! |
| 22. | సాగరంబునన్ చేరు నదివై, భక్త మతివై.. పరుగుల్, ఉరకల్, నురగలు గ్రక్కుచు భగవన్నామము పలుకుచు<br>సంకీర్తనల్ భగవత్ సంకీర్తనల్ సుళ్ళై తిరుగుచు నీ ఒళ్ళున్ మరచి పరమేశున్ పదముల్ పడుము...! |
| 23. | వచ్చునదా కలికాలము నీలో నిండిన మంచా నిలువంగ లేవు బహుకాలము నను చేరు నదీ నదము గాక<br>గుంటలై మురికి గుంటలై, చెరువులై, సరస్సులై, నూతులై, పిల్లకాల్వలై, నీ బ్రతుకుల్ పండునే వ్యర్థంబుగా...! |
| 24. | పలు రీతుల్, పది నవతారముల్ నెత్తి మీ పాపములన్ పంచి జన్మ తరించక<br>వెనకటి, వెన్వంటికి పురుగుల్, తుట్ట పురుగుల్ తుది జన్మ ఎందుకు వెత్తురు ? |
| 25. | మొదలే నదులై నవభక్తిన్ నవ్య తరంగములై భవ్య రూపులై ఉరకల్ పెట్టుచు<br>సాగర సంగమ సంయ్యమమునందిన మీ బ్రతుకు శ్రీహరి పాదముల చెంత ఆనాడే లయించు గదే...! |
| 26. | నూతిన్ పద్ద కప్పలా ఏనాటికిన్ భవతారక మొంది తరించు నీ తనువుల్! బ్రతికినన్ నూరేళ్లు ఫలితమున్నదే!<br>కదులుము! కదులుము కదమ తరంగమై ఉప్పొంగు, పరుగులు పెట్టుచు నవ్య భక్త నదీ తరంగములై నీ వెంటన్<br>భక్త సమూహముల్, పరుగుల్ పెట్టుచు భవ సంకెళ్ళలన్, తాటాలున తెంచి తాటకముల్ ముంచి, సరస్సులను కలిపి<br>కాలువలన్ కలిపి బ్రహ్మాండ భక్త బృంద భజనల హోరులో తురంగమై నొకే తరంగమై కల్వుము, కల్వుము నా<br>పిలుపున్ నంది కదలి రమ్ము పరుగులతో శ్రీసాయినాథున్ చేరన్ రంజింప ఇంకే రహదారున్నదే? |
| 27. | అతిగ తినకు తినుటకేనా బ్రతుకు నీ బ్రతుకునకై తిను పది మెతుకులలో పంచుము నొక మెతుకు..నిలుపును<br>అది ఓ అన్నార్తుని బ్రతుకు దివినన్ నీ పేరు స్వర్ణాక్షరములన్ దీపింప దీవింతు నీ సాయినాథుండనై...! |
| 28. | ఎంతన్ నీవు క్రిందటి జన్మన్ పెట్టి పుట్టితివో అంతయు నీకే నాడు కల్గున్ అన్నన్నా!<br>ఈనాడు పెట్టిన పట్టెడు మెతుకులు ఒకరికి మరి జన్మకు పుట్టెడగును పుడమిన్ నీ పుణ్యమినన్...! |
| 29. | పురిటి నాటి నుండి పని కట్టి చెప్పెనా! చెప్పిన రీతి నా సుద్దు లెల్లన్<br>పురిటి సంధిలోనే పుడమిలో పెట్టితివే! పుడమిన్ నిను కాల్చ బండెడు పుల్లలకు చేటు...! |
| 30. | కన్న తల్లికి చేటు నువు అదిరి పడబోకు నా పాల బడకుండ ఏ పాటు నీవు బడిన సాపాటుకే గదా! నీ పాటు<br>నాపాలన్ బడ నిన్ పవిత్రుని చేయ వెలసిన దయాప యోధి దాటించె మధుసూధనుండ మరిచితి వేమో...! |
| 31. | పది నిముషముల్ నిలిచి నన్నున్ దలవలేని నిన్ పది జన్మల పగిదిన్ ఎక్కడ నెత్తి ఎత్తి బాదుకుందువోనని నా నెత్తిన్<br>నోరుంగ జేసి చెప్పిన రీతిన్ చెప్పక కొట్టుకుంటినే! ఏ రీతిగ నిను జేర్తును ఆ పరంధాముని పదము యోచింపుమా..! |
| 32. | యోచించినన్ తోచుచున్నది మీ కోతులకున్ పట్టము గట్టినన్ — చేయరే పరంధాముని ధామం కిష్కిందగన్ |
| 33. | నాటి వానర మూకలు నరులకు మేలు సల్పెగాని ఈనాటి భక్తుల్ ముక్తి నిచ్చినన్ వానరములై..<br>మీ కోతి చేష్టల్, ఓరిమిని ఓర్పు నుంచగన్ అల్లరి చేసితి బెరా, బెరారా! పిల్ల కోతులా! మీరు నల్ల కాకులా....! |
| 34. | ఊరక పిల్చి మిమ్ము — ఊసులు చెప్పితి నేని నేరక మిము నా వారలనుకొని సుద్దుల్ చెప్పి, నందున్ అన్నన్నా!<br>విపరీతపు బుద్ధుల్ ఈ వింత పోకడల్ గన నా వారనుకొన్న మీరు పరులై హరి పదము విడనాడితిరే....! |

| | |
|---|---|
| 35. | పదము పదమున్ నా పథమున్ చేర్చి తరించుడని తర తరముల నుండి<br>నే చెప్పుచునే, నా కనులన్ తరతరాలుగా తరలిపోతిరే...! |
| 36. | ఏమిరా! మీ బుద్బుద ప్రాయమైన జీవితాలన్ గని ఇసుమంతైనన్ విసుకున్ కొనరే!<br>ఏనాడు కల్గునో జ్ఞానోదయంబు ఆనాడే రండి కాదనక అభయంబిత్తున్...! |
| 37. | దశాబ్దముల్ గడవ — కల్పాంతముల్ కదల యుగంబుల్ తరిలె — తల్లిన్ చేరలేని పిల్లలై తరలి పోతిరే!<br>తర తరంబులన్ మీకై చూచెటి మీ సాయిమాత నిరీక్షణ నెపుడు దీర్తురో...! |
| 38. | నా కుక్షిన్ జేరు శుభ తరుణముకై అఖిలాండమున్ అక్షిగ చేసి తపించు చుంటి తరించుట ఏనాడో...! |
| 39. | చెప్పెద చెప్పెద మరియొకసారి చెప్పుటకే కదా నేనున్నది చెప్పి చెప్పినన్ చెప్పినవి చెప్పినన్..చెప్పినవి చెప్పినాకన్,<br>నానోరు నొచ్చెన్ నీ చెవులన్ నాలుగు పదంబులైనన్ పడజొచ్చెనా! జోరీగవై బ్రతుకు నీ రోగము కుదురునంత వరకు.! |
| 40. | నాదు పావన పదముల చెంతన్ బ్రతుకగ, నీకే పుణ్యమొచ్చునే? పడి పడి, పది జన్మల మరి తుట్ట పురుగై పుట్టెడి<br>నీ గతి మాన్పన్, ఏగతి నీకున్నదో, కాలగతిన్ పొందుము ఫో. పొమ్ము, నా ముందరన్...! |
| 41. | తెలిసిన వారికిన్ చెప్పెడి పని ఏమున్నది చెప్పకుండనే చేరును శ్రీ రంగనాథుని పదముల్ తెలియని మూఢమతికి<br>ముద్దుగ జ్ఞానమున్ మురిపాల రంగరించి గళమున్ పోయగన్, సద్గతి నొందు సదసద్విరేఖయై...! |
| 42. | తెలిందనుకొన్న, సర్వం తెలిసిందనుకొన్న అన్నా! సర్వం తెలియని, తెలిసి తెలియని<br>తెలివి లేని దద్దమ్మలకున్ దామోదరుండైన నీతుల్ చెప్పంగ నేర్చునే...! |
| 43. | భక్తిన్ అందగ లేక — ముక్తిన్ పొందగలేక ముముక్షువున్ కాలేక దారాపుత్ర దాయాదులన్..నీ ఋణమున్ పడి<br>నేడ్వ నీ ఋణము దీర్పగ లేక సంభోగేచ్ఛల మునిగి ఏనాటికిన్ నన్నందుకోలేని మూఢమతి వైతివే...! |
| 44. | ఋణమున్ లేక రాదు ఏ ప్రాణియున్ చింతల్ మాని సుంతయున్ నిజమిది నమ్ము...! |
| 45. | ఎట పుట్టి, ఎటోచని, ఎక్కడనే తావులన్, ఎక్కడి, ఎక్కడివారునో నెచ్చెలున్, సుతుల్, సతుల్, తల్లుల్, తండ్రుల్,<br>బంధువుల్ ఋణానుబంధమై కడలిన్ కట్టెలుంబడ తరంగ రంగమై కలిసి కర్మము దీరినన్ ఏ తరంగము..<br>ఏ క్షణము ఎవరిని నెట్టునటు వేయునో? |
| 46. | పుడమిన్ కలసిన దాక మీ పుట్టుక కారణంబు అరయంగ నేర్తురే? మీ పుట్టుకన్, పుట్టిన బుద్ధుల్<br>అన్నన్నా! పుడమిన్ వీడు దాకా పోవవు సుపుత్రా...! |
| 47. | ఒక్కొక్కరు బంధ ముక్తులై పోదురు.. ఋణమున్ దీరినంత బహులోకాలకున్, బహురూపులై..కర్మల కొద్ది<br>కరుణింతును చేసిన కర్మాల చేసుకొన్న ధర్మాల సరిపడ నిత్తున్ మరి పుట్టుక, మరి గిట్టుక కాలధర్మము పగిదిన్.! |
| 48. | ఎంతయు నే చెప్పినను ఇంతయు మార్పులేని మీ బండల బడ! కొండలనైన చేయంగ పిండి కొట్టగ వచ్చున్...! |
| 49. | చెప్పిన రీతిన్ మనసున్ మలపంగ మన్మనో మందిర దారుడైన నాకున్ ఏ మనువులకున్ మనువైన<br>నీ మనిషి మనసు మార్చ తరమా! తగునా మూర్ఖపు బుద్ధుల ప్రొద్దుల్ పుచ్చన్...! |
| 50. | చచ్చిన వాడి కేడ్చెదవు తా చావక యుండెటి భంగి నువు చావక యుందువే? తరుణము నేడో? రేపో? |
| 51. | నీలా రేవునన్ తిలోదకములు వదులునాడు నే తప్పక భగవంతుని సన్నిధి వచ్చుదు |

| | |
|---|---|
| | నిజమిది నమ్ముండని ఒత్తి పల్కి బాసన్ చేయుచు దోసిళ్ళన్ నీళ్లొదల భావమిదే.... భావించవె...! |
| 52. | కాలచక్రము నందు నే జీవిన్ కాలగతిన్ నొందక తప్పించుకొనబోదు<br>జరిగెడు కాలమున్ గని నీ క్షణముల్ దగ్గర కొచ్చెననుచు కాలున్ దలిచి పిరికివై భయపడెదవేల? |
| 53. | కాలము నిన్ను కబళించ కుండునే కంట నీరిడినన్ కాస్తింతైన కనికర ముండబోదే?<br>కాన జ్ఞానఖనివై నవభక్తుల నింపి నిత్య సంతోషివై నీ మనమున్ బ్రహ్మతత్వ మరయు...! |
| 54. | సతతము సాయినాథుని గీతోప సారముల్ నింపినన్ సద్గుణామతివైన నీకు సద్గతులన్ కలిగింతు<br>ఏ గతి లేదంచు ఏలన్ నేలబడి నేడ్చుదువు? |
| 55. | గతులకు గతైన సర్వాంగతుడ సద్గుణ మతివై కను నీ గతి సర్వ గతులన్ సర్వస్య శరణాగతి నీ శ్రీపతే సుమా...! |

### (4) (01-12; తొంబైనాలుగవ రోజు)

| | |
|---|---|
| 56. | ఒప్పుల్ కుప్పల్ గాగ సద్గుణములన్ సత్య గుణంబునన్ రాజిల్లిన నాడే<br>దైవగణంబునన్ జేరుటే గాక దేవుడై బాసించగలవు...! |
| 57. | భగవంతుడై భక్తుడు భాసిల్లగ వచ్చు, ముక్తుండై భవ పాశంబుల సద్భక్తుండై<br>నా పదసరసిజముల్ చేరుటన్ గాక నా శిరంబుపై అధివశింప గలవు నారాయణుండవై...! |
| 58. | నీ వెంతటి సద్గుణంబుల ఖనివైనన్, సత్త్వగుణముల మునివైనన్<br>నరజన్మంబెత్తినన్ నేరంబునన్ ఏవో మాయపు తెరలు నిను క్రమ్మున్...! |
| 59. | మాణిక్యంబైనన్ మట్టిన పుట్టిన దోషంబునకై మకిలంటున్! ఎంతటి వజ్రంబైనను సానం బెట్టినగాదే ధగధగలు మెరయన్! |
| 60. | పుత్తడి అయినన్ పుటమిన బెట్టి కరిగించగ స్వచ్ఛంబై... మెరుగున్ పెట్టగనే...! |
| 61. | నీ వెంతటి వేదాంగ వేదుడైన గత జన్మంబునన్, పుటమిన పుట్టిన పురిటి కంపుల్..నీ గతజన్మ గంధంబుల్,<br>విషయవాసనల్ మరుంగున బడి మాయపు తెరలు క్రమ్మున్ సద్గుయువున్ సద్గతికై గను సదమల మతివై...! |
| 62. | అన్యము నేను జెప్పెనని అన్యాయపు ఆలోచనల్, సేయగబోకు,<br>ఏ దైవ గణంబునన్ బుట్టినన్ దైవము చేర అనన్యమైన శ్రమ నొందక నంద గలవా...! |
| 63. | నే పరమాత్ముడ, నీవు ఆత్మమతింగను అతిగా ఆలోచన లేటి చేసెదవు<br>సాత్త్విక మతివై సత్వగుణముల్ కనినందునే శ్రీకృష్ణ పరమాత్మ పిలుపులన్ నీవీనాడు అందంగల్గితివే...! |
| 64. | అందందు, అందని ఆలోచనల నేల చేసెదవు? అందందుము, అందమైన గోవిందుని పొందున్ అందుము,<br>అందందుము, పరమానాందమున్ నందార్చితవనమందు, నంద నందార్చిత గోవిందున్, పదమందుము...! |
| 65. | మురిపించుము మురళి మరిపించును సర్వజగతిన్ రవళించును సద్గుణ సంపదల్ సంగీత నవనిధివై<br>రంజింపుము సర్వ జగతిన్ చేరెదవానాడు ముజ్జగముల దాటి మువ్వగోపాలున్...! |
| 66. | మౌక్తిక మౌచు, పెంచుము మంచిని..మంద మలయ మారుతమై మది, మదిన్ తట్టి జగతిన్ వెల్గించు<br>జ్యోతులకు జ్యోతివై ఆ అఖిలాండ జ్యోతిన్ జేర మార్గదర్శివై నువు నడచుచు మందల, మందల మూఢ |

| | |
|---|---|
| | మతులన్, గాఢంబున సద్గతులన్ జేర్చ జ్ఞానదీపములన్ వెల్గించు, విజ్ఞానాంబుధి జేర్పించు...! |
| 67. | విశ్వవిపంచివై, వివిధ గుణంబులన్, నవరాగముల్ కట్టి నా పేరున్ పెట్టి, పదము పదమునన్, మనము మనమునన్ గళము గళమునన్, ఆ గోవుల మందల పగిది ఈ గోపాలున్ జేరు.... జేర్పించు...! |
| 68. | మందహాసమున్ మదనమోహనుడై నే చిలికించ, శరత్ చంద్రికలై మీ మానసముల్ మురళీ మోహన గాన విపంచికలై పరవశింప పరమానందమున్, గోవిందు పద మందుడీ...! |
| 69. | తుచ్ఛమౌ కోర్కెల కోరి కోర్కెల తీరక పదునౌ కత్తులు నూరి మీ మది రుధిర వాహినులన్ చేయుటేల నీ అసుర గణంబునన్ గుంటన్ పెట్టి, గంటన్ వాయించు, ఘనతౌను...! |
| 70. | అశాశ్వత జన్మల అరక్షణంబుకై.... నానావిధ కోర్కెల్ నరకము జేర్చుటకు కారణంబులౌ! కనవిప్పున్ కనవేనాటికిన్ కనుముందు నిలచిన కమలాకాంతున్ కానగనేరవు...! |
| 71. | ఇది కలికాల మహత్యమో? కాటికి పోయెడు కాలమో? కాదేది? గత జన్మల కర్మమో!నీ తీరని ప్రారబ్దమున్ తీర్ప, నీ నొసటన్ రాసిన విధాతకైనన్ చెరపన్ సాధ్యమే! ఔరా! చెడుకాల మాసన్నమైనన్...! |
| 72. | దేహము దేహమంచు — తీరని దాహము పెంచుకొన్న పరితాపము కల్గుట మాని తాపములన్ కల్గించు, అశాశ్వత నీ తోలు తిత్తులకున్ అసంఖ్యాక సౌఖ్యముల్ గల్పించ అశాశ్వతమౌనే గాని నశించకుండునా? |
| 73. | శాశ్వతములు గావు బ్రతుకుల్ దేహమందున్నది నీ ఆత్మ గాదేనాటికిన్ గావు దేహంబు నీవు...! |
| 74. | పంచ భూతముల అడిగి నీదగు దేహంబును ఇల్లున్ నిర్మింప అందు నీ ఆత్మ జొచ్చెన్ ఇల్లు నీదంచున్ ఆశలు పడెదవు గాక.! |
| 75. | ఇల్లే నీవంచున్ భ్రమలన్ పడక పోవు పదే పదే పది సార్లు చెప్పినన్ కాలము మ్రింగితివే కాని కాసంతైనన్ ఆత్మ జ్ఞానివి కానేరవు...! |
| 76. | ఏ అసుర గణంబున పుట్టిన దోషముండెనో? దోషము నీది కాదంచు సర్వ దోష రహితుండైన నే నీ అవగుణముల బోనణచి సద్గుణివై గుణమణివై దేవగణంబులకు గణంబువై చేరు, నీ అసురత్వం నదే విడువుమా! తుది అవకాశమిదే నిత్తున్...! |
| 77. | గురువుల వేషంబులు వేయగనేల, సద్గురువు గురువులకు.. గురువు సాయి దేవుండన్ నన్ అనుసరించినన్ నా చేతల చేసి చూసినన్ నిను నే సద్గురువనుచు స్వీకరింతునే...! |
| 78. | వేషములు కావు — విషయ వాసనల్ వదులు కదులుము సాయి మాతన్ కనుగన్...! |
| 79. | కాన్కల లెన్ని వచ్చినన్, కాసింతైనన్ ముట్టి చూచితినే! చూసితివే నీవు నా పిచ్చి ఫకీరు వేషమున్ చినిగిన కఫిని విరిగిన మసీదు గోడలు నా నివాసమున్, చేతన్ దొక్కు, పట్టన్ పటక కటకట నీవు నన్నసరింపన్ కపటపు వేషమేల...! |
| 80. | రా! రయమున రమ్ము, ఇత్తు చిప్పన్ చెప్పన్ పదిమార్లు, మాటలేటికి నీ చేవ వున్నన్ చేత చేసి చూడుమా...! |
| 81. | నాది నాదంచు, నాకున్, నాదంచు నీకున్ లేదంచున్ వాదించన్, వాదించన్ ఏమున్నది నా చేతన్.. మీ దగు వినోదంబునై మీరిచ్చిన సజ్జితాశ్వముల్, కనకపు కిరీటముల్, పల్లకి సేవల్, కాహళ ఫణ సంగీత మృదంగ రణగొణ ధ్వనుల్...నీకై నీవిచ్చిన నీ సంతోషమున్ నా కలరించితివే గాని, |

| | |
|---|---|
| | నాకై మిగిలినది నా దగు నాప్రియ శిష్యులనువారు ఏరి? ఏరేరి? ఈనాడు లేరెక్కడన్...! |
| 82. | చేతన్ చిప్ప, నీ కిచ్చెద కోరిన నా సరిగాడవై నా సరిజోడీవై వచ్చెద వేని పట్టుము పటక, కాని ఇది మార్గము కాదు...! |
| 83. | ఇచ్చెద నంటినని నింగికి వేయకు నిచ్చెనలు చినిగిన అంగీనైన, చిక్కున మీ అసురాసుర<br>గుణ గణ జన్మలకున్, రణ గణ ధ్వనులేటికి? రంగు పూతల నేటికి? సద్గురు వేషాలేటికి? |
| 84. | కోరే కోర్కెల నేటికి? ఏటికి, మాటికి, మాటికి వెనకకు పో జన్మలేటికి? ఎంత చెప్పినన్<br>నీ ఎదుగు బొదుగు లేని మానసమునకున్ వచ్చున్ మరుజన్మ ఎనుబోతుగన్, మరి ఆంబోతుగన్...! |
| 85. | పాపము చేయు జన్మలు పది తరములకున్ వెనుకకు మరలి వెదకి చూసినన్ కంచు కాగడల్ వెదికించి<br>చూచినన్ ఒక్కటి ఒక్కటైనన్ లెక్కకు వచ్చు జన్మలు లేనే లేవు గణించగన్...! |
| 86. | గుణించనులే, ఇది పరిపాటే! గడచిన కాలము విడచి పరితప్పుడవుద వంచు పదే పదే చనువున్ చెప్పితి -పంచ<br>వర్ణములైనన్ మించి సమతన్ పంచెడి నా....మగ్నుడవైననాడు...! |
| 87. | ఆ ఏసున్, ఈశున్, అల్లా, ఇల్లా, ముల్లా, ఫకీరునై ఏ పేరునన్ పిలిచిన సర్వనాముండై<br>సర్వ జగతిన్, సర్వచోట్లన్ సముఖుడివై ప్రత్యక్ష మవుదు — సాక్షాత్ విష్ణుమూర్తినై...! |
| 88. | భవతారక సాయిరామ మంత్రమున్ నా దగు నామామృత గీతా పానముల్<br>సేయుదువేని నేనెక్కిన గద్దెన నిత్తు నీ నాల్గు గుణముల్ కలిగి, అవగుణముల్ నశించ...! |
| 89. | నవవిధ భక్తి ముక్తుల్ గాగ ఆ విష్ణు పవళించు ఆ శేషశయనంబు నీ కిత్తున్ గాదే?<br>మోక్ష లక్ష్మినై నీ గళమున నే అలంకరింతు భక్త మందారమాల భగవంతుడనైన నే భక్తుడ కొరకై...! |
| 90. | నాటి కల్పాంతరముల నుండి దశాబ్దముల్, శతాబ్దముల్ నా దగు అవతారముల్ నే చెప్ప వేదవేదాంగ<br>ఉపనిషత్తుల్ ఏ మాత్రము మార్చగ చెప్పితిన్ నాటి అది పురుషుండనై దశాంశమున్ మించి నీకు అర్థంబు గావు<br>కాలమున నానాటికిన్ కదిలి నే కలి దాకన్ వచ్చినన్...! |
| 91. | ఈ కలికాల మహాత్యమేమో! భక్తుల కొరకు భగవంతుడే అన్వేషించుచున్<br>నీ ముంగిట ముక్తి ధామమున్ నిత్తున్ మూడు ఘడియల్ నీ అంధకారమున్ బాపి<br>మదిన్ మూఢత్వమును వదులుమని పదే పదే నీ ముందు నిల్చి ప్రార్థించితి...! |
| 92. | అనాది నుండి ఆదిన్ తుదిన్ లేని నరజన్మల మార్పు ఇంతే! నాకు దోచెన్, భక్తుడకై భగవంతుడన్వేషించుచున్..! |

(5) (02-12; తొంభైఐదవ రోజు)

| | |
|---|---|
| 93. | సర్వజగతిన్ జనములు జనింతురు ఎన్నో విధముల అన్నిన్ ఎన్నినన్<br>రెండు దైవీ, అసుర సంపత్తుల నంది ఆలరారెదరు అరయం గలరే....! |
| 94. | ఎంచిన్ చూడగ మంచి, చెడులే ఈ రెంటిన్ మధ్య దోచు తారతమ్యముల్<br>చెప్పంగ లేదంచు ఏ దేముండో మంచిన్ చెప్పలేదంచు మనమున దిగ్గుల్చుచు ఏడ్వనేల...! |

| | |
|---|---|
| 95. | మరియొక పగిదిన్ చెప్పెన్ చూచెద చెప్పుకున్నన్ చిన్నా! నాకున్ తప్పని తిప్పలాయెరా! తక్కువ చేసి చెప్పితినని తిక్కంగ ఆలోచనల్ సేయకు చక్కగ చెప్పెద మంచి.. ఇది సుగంధ సుమ పరిమళ చందమునన్...! |
| 96. | అడిగెడు వాడికి చెప్పెడి వాడు లోకువని నీ లోకుల్ పలుగాకుల్ గా పల్కిరి కూతలటంచున్ తక్కువగ చూచెదవేని ఆ క్షణమే తప్పుకొందున్, నా వాక్కున్ ఈపరి తప్పదు కన్నా....! |
| 97. | చెప్పుమని అడిగినన్, మంచిగ ఎంచిన నా పెద్దరికమున్ గని చెప్పెద నీతుల్ చెప్పెడి వాడనే కాని చెప్పించుకొనే చిన్నన్ కానని చెప్పితి తప్పేమిటన్నా...! |
| 98. | ఎంతటి చెడునైనన్, మంచిన్ ఎంచి తీయుటే దైవ సంపత్ అందగ ఆ దైవ యోగము క్రిత జన్మలనుండే సంక్రమించు సుకృతముంటే...! |
| 99. | కనుకన్ దైవ సుర యోగమన్నన్, దైవ అసుర యోగమంచున్, అర్థ మనర్థమంచును, పెడార్థముల్ తీయక పెరుమాళ్ళునై చెప్పిన నీతులు పెడచెవిన వేయక కూరిమి చెప్పెద నీ విచ్చిన పెద్దఱికమునన్...! |
| 100. | దైవ గుణంబులన్ పుట్టిన పుణ్యపురుషుండు, పుడమిన పడిన నాటి నుండిన్ పూర్వ సుకృత యోగమునన్ సుగుణములే గను సుందర జగతిన్ హృదయారవిందంబంతన్...! |
| 101. | గోవిందుగళ మందార మాలికయై సుగుణ, సుమ, నవ పరిమళంబులన్, వెదజల్లన్ మంచిన్ మరువంబు మొలకలై మదన మోహనుని తలపులై, తనువున్ తట్టు పులకింతలై...! |
| 102. | పుష్ప పుట్టగనే సౌరభముల్ వెదజల్లు నందనోద్యాన మంతయు దైవీ యోగపురుషుని హృదయ కమలంబంతన్, నిర్మల తత్వంబై తత్వ జ్ఞానంబై, ధ్యాన మందున్ నిరంతర ధృడస్థితుల్, సాత్విక గుణముల్ దానధర్మముల్, ఇంద్రియ నిగ్రహంబుల్ అగ్నిహోత్రాది ఉత్తమోత్తమ కర్మాచరణముల్ వేద శాస్త్ర యుక్తంబుల్, ఆ భగవాన్ గుణ సంకీర్తనల్, స్వధర్మ పాలనల్ పూరేకులై విప్పారున్...! |
| 103. | పుణ్యపురుషుని, పుణ్య కర్మాచరణముల్ పుష్ప సుగంధంబులై తానున్ తరించుటే గాక తనవారిన్ సౌగంధంబుల్ పంచి పెంచి తనవుల్ తరింప చేయును తర తరముల్...! |
| 104. | తదనంతరమున్ ఇందిరా రమణున్ జేరి, ఆ దోవలన్ శోభింపన్ శోభాయమాన పురస్కారాలందుచున్ చేరు పుణ్యలోకాల అధిపతి చెంతన్...! |
| 105. | మనోరంజితములైన సుగుణములన్ భాసింపగన్, మనో వాక్కాయంబులన్ నెవ్వరిన్ బాధించు టెరుగక సరళ సత్య సంభాషనల్ శోభించు పుణ్య పురుషుడాతడే! |
| 106. | అపకారము నెంచిన ఉపకారము చేయు ఉత్తమ గుణమణి కంటెన్ కలికం పెట్టినన్ క్రోధము కాంచని, కల్మష మెంచని మనిషా కర్మల కర్తృత్రాభిమానము కాంచడు...! |
| 107. | చిత్త చాంచల్యములన్ చలించక ఎవ్వరిన్ నొప్పించక తానొవ్వక సకల ప్రాణుల యందున్ అపార కృపన్ గను: గనడు  ఇంద్రియ విషయ సౌఖ్యంబుల్...! |
| 108. | ధర్మ, మర్ద, విరుద్ధ కార్యాచరణమున్ కన లజ్జితుడౌ అట్టిట్టి సుగుణమణి ముజ్జగములన్ వెదకినన్ దొరకడే...! |
| 109. | దొరికినన్ శోభల్ శుభమ్ముల, సుమ శుభమంగళకర మూర్తి అవుచు |

| | |
|---|---|
| | ఆ సర్వేశ్వర రూపమంది శుభకరుడై నిలుచు సర్వజగతిన్ శుభ శోభితుడై...! |
| 110. | తేజముల్, క్షమల్, సకల ప్రాణులయందున్, కృపన్, సరళతన్, శత్రువులనందున్, కరుణ తనయందున్, పూజ్యత, భవ, అభిమాన రాహిత్యమున్, దైవాను గ్రహంబున్, దైవ భక్తిన్, పెద్దల, పూజ్యులన్, గౌరవ భావమున్ దైవీ సంపత్ గల పురుషుని సద్గుణమ్ముల్ కృపల్ పోసిన ఆ సరసి జనాభువుని సద్గుణ గనుల్...! |
| 111. | అసుర అసురీయ సంపత్తులు అసుర కుమారులు మానవులందు వెదకగన్ కుప్పల్ తెప్పలై అడుగడుగునన్ ఉందురు అడగ నేటికి అడగకన్ అర్థము పెడర్థముల్ తీయు ప్రతి ఒక్కరున్ ఆ అసుర గుణ నధిపతిలే సుమా...! |
| 112. | డాబులు, దర్పముల్, దుఃఖముల్, కామ క్రోధముల్, అజ్ఞాన అహంకారముల్, అవగుణముల అసురీ సంపదల అలరారు వారే జగమున మూడొంతుల్ అలరించి ఉంటిరే! ఈ అసురలక్షణ అవలక్షణ శోభిత పురుషలక్షణల్..! |
| 113. | ఈ అసురీ లక్షణ సంపదలన్ భవ బంధములన్ దెంచు కొనంగ లేక మోహపాశంబులన్ చిక్కు కొందురే! ముక్తిన్ పొందగ లేక, ముముక్షువు నైనన్ కనులన్ గాంచగ లేక సులక్షణ శోభితున్ ఓర్వగ లేక పుట్టుచున్ చచ్చుచున్ పరిభ్రమింతురే భువిన్...! |
| 114. | ఈ అసుర స్వభావముల బహు వికృతిన్ దుష్ట ప్రవృత్తిన్, నివృత్తిన్ లేక తిరుగు చుందురు, హృదయాంతర శుద్ధిం లేదు బాహ్యంబునైనన్ పరిశుభ్రత నంటగ లేక కుమ్మరి పురుగులై కుబుద్ధులకు విమర్శల క్రుంగుతు నొందు వేళలన్...! |
| 115. | ఎవ్వరు ఏ పగిది, ఏ పని చేసినన్, ఆమోదించక, ఖేదములన్ ఒందుచు.. పరభేదములన్ ఎంచుచు జగతుల్ అసత్యమనుచున్...! |
| 116. | జగతకు నాథుడే లేడనుచున్, కామ సంయోగంబు చేతన్, సృష్టిన్, తన ప్రతిభన్, అభివృద్ధి అలరె ననుచు అడుగడుగునన్, అడుగకనే అర్థంబు జెప్పెడి వారల్...! |
| 117. | జగన్నాథుడే లేడందురు జగములే మిథ్యందురు మిథ్యావాదులై మిడుతల దండుబోలె క్షణ..క్షణమున్ అభివృద్ధిన్ చెందుచు అసత్య ప్రచారముల్ సంచారము చేయుదురు...! |
| 118. | తమన్ తామొక్కటే సత్యమనుచున్ నమ్మెడి మీ మిథ్యావాదుల్ అడుగడుగునన్ సత్యంబున్ అగ్నిన్ ఆహుతులు గాగ దండుల్ దండుల్ పడి నశించుట ప్రత్యక్షంబున్ కాంచగలము ప్రతి నిత్యమున్...! |
| 119. | దైవీ సంపత్తుల ఈ అసురీ అవలక్షణ అలక్షిత కుమారుల భరించగలేరు తోటి మానవ ప్రాణులకే గాక లోకా లోక ఆలోక మానవులకున్ ఆది నారాయణునకున్ అందినన్ చాలు అపకారము చేయుటకే వర్ధిల్లున్...! దుష్ప్రచారముల్ చేయు క్రూర కర్ములై వినాశకులై దాపురింతురే...! |
| 120. | ఈ దంభ మానవుల్ కోర్కెల ఆశ్రయించి తాము తా అజ్ఞాన పొరలన్ మాయపు తెరల్ కనులం కట్టుక, కట్టింతురు..! |
| 121. | మిథ్యా సిద్ధాంతములన్ నమ్మిన ఈ అసురీ స్వభావ పరుల్ — తామెక్కిన పేకమేడలన్ నిత్యంబంచు, సత్యంబంచు నర్తించుదురు అరక్షణము నశించుట కెరుగక...! |
| 122. | క్రూరుల్ నిండిరే జగమంతన్, చీమల బారులై వేలకు వేలు పుట్టి, చచ్చుచున్ వేలాది ఆశా పాశములన్ పెంచుకొంచున్ కామ క్రోధ పరాయణులై దివికిన్ చెందగ లేక భువిన్ భరించలేక నరకముల్ సృష్టింతురే...! |
| 123. | సృష్టిన్ ఈ క్రూరుల విస్ఫోటక చర్యలు ప్రజ్వలింప పుష్టిన్ గోల్పోవు వేళల నే ప్రళయాగ్ని రుద్రుండనై నాదగు |

| | |
|---|---|
| | త్రినేత్రమున్ దెరవ ఈ అధమాధమ అసురీయ నరుల్, నలుసుల్, నలుసులై ముక్కంటి ముందర మిగలంబోరు బూడిద కుప్పలయిన్...! |
| 124. | నే విశ్వ విభుండను ఈ నల్లులపై ఆగ్రహించ నా కుక్షిన్ నిండిన సర్వ లోకాలకున్ సంరక్షింప సకల సంరక్షకుడ నే నవుటన్ గాంచి ఈ పిచ్చికల పిచ్చి పనులకున్ ఆగ్రహించి బ్రహ్మాస్త్రము వేయ సంకోచించితిన్...! |
| 125. | వీరభద్రుండ నౌదు, నా వీర శౌర్యముల్ జూపింప తగిన సమయం వచ్చెనేని జగతిన్ సంరక్షింప సర్వ శక్తులన్ నే బద్ధుండ — భద్రుండ...! |
| 126. | ఈ సంబంధిత బంధంబున్ననే సంరక్షించితి సృష్టి — సర్వ ప్రాణులన్ సముచిత రీతిన్...! |
| 127. | అనాడు ఆ మహాదాత జగంబున్ ఏకదాతయై నిల్చెడు సుయోగంబున్న వాడైనన్ ఆ కర్ణుడు<br>కవచ కుండల ధారియైనన్ ఆ అహంకారము అణంచబోని ఆ అసురీ ప్రవర్తన నొక్క నలుసున్<br>నిండిన లోపమై, సకల సద్గుణములన్ కాలదన్న శాపమై అక్కారణంబునే శాపమై భువిన్ కూలెన్ గాదే...! |
| 128. | మంచిన్ అలుసంతైనన్ తెలిసిన్ తెలియకచేసిన నంతయైనన్.. అది జన్మ జన్మాంతర పుణ్యమై పెరుగును ఆ మెరుపు పగిదిన్...! |
| 129. | ఆ కర్ణుడు నశించినన్ దాతలకు దాత ఆ కర్ణుడు మహిన్ నిలిచే మహాదాతయై<br>తరతరములకున్ తరలిపోని కీర్తిన్ పంచిన్...! |
| 130. | కనుకన్ కను కను ఎంతటి సద్గుణముల కుప్పన్ ఉన్నన్ ఏ చిన్ని అహంకారపు అవగుణ మొక్కటున్నన్ చాలున్ సద్గుణముల కుప్పన్ కూల్చి అవగుణ విజృంభించి నిన్ నరకయాతనల చేయ ఆ నరకము జేర్చున్...! |
| 131. | ఈ అసురీ సంపద గల మానవుడున్ కుప్పల్ తెప్పలుగా పుట్టి తన జన్మకు తానే అధిపతి నంచు..ముమ్మందు ముజ్జగముల్ తా ఇచ్ఛ కొద్ది సృష్టింపన్ తన చేతన్ పని అని ప్రగల్భములు పలుకుచు జగజ్జేతయై ఆ జగన్మాతన్ పరిహసింప జగత్ శక్తి ఆ పాపముల అసురీగుణ మానవులన్ పరిహరింప కుండునే...! |
| 132. | పాపము పండుదాక ఆ పరాశక్తిన్ చేరగ లేక పడి, పడి చత్తురు పాపపు జన్మలన్ — నీచ యోనులన్<br>జన్మల ఎత్తుచు —జన్మ రాహిత్యమున్ లేదెన్ని తరముల కైనన్...! |
| 133. | ఈ జగతిన్ మంచి చెడు ఎట్లు ఉన్నవో మానవ ప్రకృతినిన్ దైవ అసురీ సంపదల మానవుల్<br>రెండక్షులై ప్రజ్వరిల్లు చున్నవి జగముల్ నిండన్...! |
| 134. | ఆ పరమేశున్ అంది ముక్తుల్ గానేరరు మూసెద ఆ ముక్తి మార్గముల్<br>ముముక్షువుల గాలైనన్ సోకం నీక శోక పరిధులన్ నశింతురు...! |
| 135. | పశ్చాత్తాప హృదయంబున ఆ పరిధిన్ చేర పరిశ్రమించిన నాడే నా పదముల నేనే తరలించెదన్ తరతమ భేదము లేదే నాటికి ఈ నాటికిన్ తారతమ్యము లెరుగను భక్తిన్ క్షణమైనన్ తల్చినన్<br>తరలింతు ఈ క్షణమైన వైతరణిన్...! |

### (06) (03-12; తొంబైఆరవ రోజు)

| | |
|---|---|
| 136. | పలుకులు ఎన్ని నేర్చిన పరమాత్ముని పాదము పట్టక పయనించగ లేవు ఏ పరి ఏ మార్గంబైనన్<br>నా దరి చేరు నీ చివరి మార్గంబదియే...! |
| 137. | పెంపుడు చిలకైనన్ పెంపు మీర చెప్ప, రామనామ జపంబు సేయున్ పెడసరి తనమేమో పెంచిన<br>ముద్దెంచిన, ముద్దన్ మింగుట తప్ప మింగుడు పడదే హరి పలుకున్...! |
| 138. | నీ దగు గుణముల నెన్నన్ ఏ గుణ నిధికైనన్ తన గుణమున్ కోల్పోవు ఆ క్షణముననే నీ దగు తత్త్వం తెలిసినన్<br>చెప్పితి గుణముల ఎన్నో! నాకైనన్ నిర్గుణుండ పోవన్ గుణమేమున్నదంచు...! |
| 139. | భగవంతుని అనుగ్రహము పొంద నీ భావము భగదర్పితంచేసిన చాలునంచున్ చాలు చాలుకున్ చెప్పి<br>అలసినన్: భజనల్ దబ..దబ చేసి తప..తప మడి బట్టల్ కట్టి గణ, గణ గంటల మోతల నన్ ఆరాధించుటేల..? |
| 140. | నారాయణుండు నిజముగ నుండిన అచ్చోటన్ నరుని ఆరాధనలకున్ జడసి నాడే పో<br>ధరణి విడిచి పోకయుండునా! దర్శన మేల ఇచ్చు దడవం గొట్టినన్...! |
| 141. | బట్టలు మార్చినట్లు భగవంతుని మార్చకు భక్తుండు ఏ రీతి పిలిచినన్ భగవంతుడొక్కడే<br>భవ భంగుల మార్చి మార్చి ఏ రంగున్ తెలియక శ్రీరంగన్ కానంగ నేర్చవే...! |
| 142. | యాత్రార్థివై యట, యటకో చనన్ ఎంతెంత వచ్చెనే నీకు పుణ్యముల్<br>బండెక్కిన నాటి నుంచి, తిన చిరు తిండ్లకై ఎన్నెన్ని మూట లొదిలెనో, పుణ్యము మూటేమిటికో...! |
| 143. | నీ ముంగిట నున్న నాప బండైనన్ మనసున గురిఉన్న ఆ భగవంతుడటంచున్<br>శిల నర్చించిన, ఆ శిలయే పల్కున్ శ్రీమన్నారాయణుండై...! |
| 144. | అట, నిట కేగి మనసును ఏల నిల్పెదవ్ నిశ్చల మతివై నిల్చిన చోటనే ఆ<br>నిరంజనున్ ధ్యానింపగ నిల్చునే నీ ముంగిటన్ ముందున్న ఆ పుణ్య పురుషున్ నరయ పుణ్యము గాదో...! |
| 145. | తిరిగెదవేల, ఆ శ్రీపతిన్ కన భువన మంతన్ నీ మతి సద్భావము చేయగ, నిలవగ రాడో<br>తిరుపతి వెంకన్నైనన్: భవమంతన్ ఆ భగవంతుని భవనమే సుమ్మా...! |
| 146. | చపల మతివై: చెవిటివై చెప్పిన దెంతన్ చెవి పెట్టక చనెద వేలా!<br>ఉన్న చోటున్ వదలి ఎచ్చటనో భగవంతున్ కాంచగ గలవే నొచ్చెన్ గాని నీ కాళ్ళన్ |
| 147. | పిలచి ఇత్తు పిల్ల నన్న పిల్ల కాకివై పెరటి ధోవలన్ పిల్లన్ గొనిపో వచ్చె అల్లరి వాడై...! |
| 148. | నీ దగు ముంగిట నిలిచి, నాదగు మమతలు పంచి రా! రా!భక్తా అనుచు రయమున పిలవన్<br>నన్నరయగ లేక నారాయణున్ వెదుక బోయిన, నీవు అల్లరి పిల్లడి చందంబా...! |
| 149. | ఇచ్చుటకు నేనుండగ భక్తా! వచ్చుటకు ఏల వెనకాడెదవు నా దగు చేతన్ చిప్పం తప్ప<br>లేదనుచు చెప్పక గ్రహించితిరా! నరుడా తెలివి ఏ మందున్...! |

| | |
|---|---|
| 150. | నా చిప్పన్ పట్ట నీకున్ అర్హత నొచ్చునే ఎన్ని జన్మలకైనన్ అనంతమైన దయన్ నలుసున్<br>ఆకాశం ఎక్కించ అర్హుండవునే...! |
| 151. | నా చిప్పన్ అది చెప్పన్ అక్షయ పాత్రయౌ అర్హుండవైతి వేని కోరిన చేతును కోట్లకు పడగ లెత్తంగన్...! |
| 152. | కోతివై ఈ పగిదిన్ కోరగ రాని కోర్కెల అడిగినన్ ఇవ్వం నే అంగీకరింతునే! నీ చపల చిత్త చాంచల్యముల్ నాకున్ పునిమి లక్షల వెచ్చించి కట్టించిన ఆ గుడిలో బొమ్మన్ చేసి అవురా! నన్నాడింతురే...! |
| 153. | నా సందేశంబేనాడైనన్ ఆలించి  తరించ తలతువే! ఆలయమేల నాకు<br>భక్తిన్ చేయుము నీ హృదయాలయంబు నా కాలవాలమౌ...! |
| 154. | సిరి సంపదలు ఎన్ని ఇచ్చినన్ నిల్చునే నీ అర్హత నుండిన నాడే<br>అర్హత లేని కోర్కెల కోరినన్ నే అంటించినన్ అంటం బోదు చిల్లి గవ్వైనన్...! |
| 155. | సిరులకు సిరి, అసలైన సిరి, ఆ శ్రీపతి కాదే! నీ మతి చాంచల్యమున్ చెందక సర్వం అర్పింతువేని నీ చెయ్యి పట్టనా.! |
| 156. | పుట్టుక లేని నాకు పుట్టుక లేటికి పునర్జన్మల్ ఏటికి? కట్టుకథల్ మాని చేపట్టుము, నిచ్చెద శ్రీ పద కైవల్యంబున్.! |
| 157. | కాలము శాసించు వాని నే నేటికిన్ చెందెదనా కాల ధర్మం? కాలధర్మంబులన్ కాలం ధర్మంగ<br>నిర్వహించిన నా భక్తుల్ కాలధర్మములన్ చెందగ కీర్తిన్ మిగిల్చి విష్ణు పద క్రాంతుల్ సేతున్...! |
| 158. | కాయము వీడితి నంచున్ కాపాడగ లేడంచున్ ఆ కన్నీళ్లేటికి నా కేటికి కాయము<br>అనంత సాయి శక్తియై మరణాంతరము మరింత బాధ్యతన్ భాసిల్లగన్...! |
| 159. | కాంతును శరణాగతుల ఎవ్వేళలన్ నాకున్ లేదు నిజమైన కాయం! నే నుంటినే ఏ మూడు మూరల శరీరములన్ ముక్కోటి దేవతల అనంత శక్తినై భాసిల్లిన నేను నీ భావం బెంచి నరుని రూపున్ నర్తించితిన్...! |
| 160. | నన్ వర్తించుదువు నంచు పద పదమున్ పరమ ధర్మమును పల్కుచు<br>పలుకు పలుకునన్ అమృతం చిల్కగ ఆర్తులన్, అన్నార్తులన్ ఆశ్రయ మిచ్చెదవంచున్...! |
| 161. | నే రూపెత్తితి కరుణాంతర హృదయాంతుడనై మీ మది నా రూపంబుల హత్తు కొనంగ<br>బ్రహ్మాండమంత మీ కరుణాలయంబై కనన్ కాంక్షించి చొచ్చితిన్ ఈ నరదేహమున్...! |
| 162. | కథలు చెప్పినన్, కసరినన్, విసిగినన్, లాలించినన్ నీ దగు మంచిని కోరే మమతన్ పంచ వచ్చిన సాయి మూర్తినే...! |
| 163. | కాలన్ దన్నితివి అమృత పాత్రన్ కాలం కరిగిన వెనకన్ కన్నీళ్లేటికి<br>నా పాలంబడుదువేని పశ్చాత్తప్తుడవై పాలింతున్ సాయిశక్తినై, కన నీవాసక్తి...! |
| 164. | మరలిన్ వచ్చి మరి చెప్పిన ఈ గీతామృత సారముల్, మీ పాత్రన్ పొరలి ముంచు పరిధుల్ దాటి, ఆలించితివేని<br>సుధారస ధారలౌచున్ అపాత్రత దానము గాకుండన్ ధన్యమౌ ఆఖరి తరుణంబదియే...! |
| 165. | చదువుము, చదివించుము, వినుము విన్పించుము, పదము పదము<br>నే సాయినారాయణున్ మోక్ష పదాగామివైతి వేని నొక పరి పలించినన్ చాలదే...! |
| 166. | కడలి తరంగంబులై కరుణా మూర్తులై, సాయిరూపులై తానే సౌఖ్యముల్ కోరక<br>త్యాగ నిరతులై నిలిచిన నాడే జగంబుల్ సుఖ సౌఖ్యంబుల వర్ధిల్లున్...! |

| | |
|---|---|
| 167. | నే చెప్పిన ధర్మముల్ ఈ యుగ పరిధికిన్ పరిమితంబున్ చేసి పరమ పాపులకైనన్<br>తరించ పరమ ఔషధంగ పంచితి, ఎంచినన్...! |
| 168. | పరమ పురుషులాదురు ఈ గీతామృత రససారముల్, వచనోక్తుల్ వంటబట్టెనేని<br>వర్ధిల్లవే ధరన్ ధర్మమూర్తివై, అపై నందుము ఇహ, పర సౌఖ్యముల్...! |

ఓం ఓం ఓం